జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 20 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.



**పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ శుక్రుద్దీన్**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

*జమ్మికుంట, జనవరి 19, (ప్రజాజ్యోతి*

ఆల్ బిసి మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజషన్ ఆధ్వ ర్యంలో ఫార్చ్యున్ మెడికేర్ హాస్పిటల్ వారి సౌజన్యం తో కరీంనగర్ సప్తగిరి కాలనీ లో గల రహమానియా మస్జీద్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథులు గా

మిగతా 2 లో...

# రేషన్ కార్డు లిస్టులో పేరు లేనివారు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోండి

**ఐదు నుండి పది రోజుల్లోపే రేషన్ కార్డు అందజేస్తాం**

**రేషన్ కార్డుల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



*సుల్తానాబాద్ ,జనవరి 19, (ప్రజాజ్యోతి)*

రేషన్ కార్డు లిస్టులో పేరు లేని వారు గ్రామపంచాయతీలో దర ఖాస్తు చేసుకోండి ఐదు నుండి పది రోజు లోపు రేషన్ కార్డు అందజేస్తాం రేషన్ కార్డు నిరంతర ప్రక్రియని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పాత్రికే సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్ష టిఆర్ఎస్, బిజెపి,లు ప్రభు త్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క హామీని అమలు పరచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించా రని బి.ఆర్.ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కొత్త కార్డులు

మిగతా 2 లో...



# గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు కృషి**

**ఆదిలాబాద్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో, జనవరి 19, (ప్రజాజ్యోతి)*

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వ హించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో తనవంతుగా పోరాటం చేస్తానన్నారు. శాసనమండ లిలో నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడా నికి, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వారికి

మిగతా 2 లో...

# మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి నన్ను గెలిపించండి

**ఉద్యోగుల,నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిని**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్)**



2 లో...

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్య రైతాంగం పై ప్రత్యేక దృష్టి**

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో, జనవరి 19, ప్రజాజ్యోతి*

రైతాంగ సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ.జీవన్ రెడ్డి పాల్గొని పంపిణీ చేశారు. జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల పట్టణ, జగిత్యాల అర్బన్, రూరల్ మండలం, సారంగపూర్, బీర్పూర్, రాయికల్ మండలాల సీఎం సహాయ నిధి 1 కోటి 85 లక్షల 20 వేల రూపాయల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతుంది. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలన నడిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలకు మిన్నగా మన ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు

మిగతా 2 లో...



## ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

(మొదటి పేజీ తరువాయి...)

కరీంనగర్ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు శుకురోద్దీన్ మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ హాజరయ్యారు.. ఈ వైద్య శిబిరంలో సుమారు వందమంది రోగులకు వివిధ రకాల రోగాలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు.. ఈ కార్యక్రమం లో తాజుద్దీన్ కాంగ్రెస్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కాడే శంకర్, 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మహిళా నాయకురాలు జ్యోతి రెడ్డి,రాష్ట్ర ఉప అధ్యక్షులు కాజామియా. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్, రాష్ట్ర సలహా దారు నజీరోద్దీన్, హఫీజ్ డానీ పవన్, మాజీద్ జలీల్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి నన్ను గెలిపించండి





**కరీంనగర్ బ్యూరో, జనవరి 19, (ప్రజాజ్యోతి)**

నగరంలోని మెదక్,నిజామాబాద్,అదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) ఆదివారం పద్మనగర్ లో ఉన్న మార్క్ ఫెడ్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ తో కలసి ముఖాముఖి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం లో కృషి చేశానని తెలిపారు.ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా మీ ముందుకు వస్తున్నానని అన్నారు.శాసన మండలి లో నిరుద్యోగుల గొంతుక నవుతానని,మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీలో ఒకడిగా,మీ వాడిగా,మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, మీకు తెలిసిన మిత్రులతో వేయించి నన్ను గెలిపించి,ఆశీర్వదించవలసిందిగా కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు,ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లిస్టులో పేరు లేనివారు గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి...)

అర్హులైన వారందరికీ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ పథకాలను అమలు పరుస్తుంటే హరీష్‌రావు కేటీఆర్ తెల్లారి లేచింది మొదలు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి తోడు బిజెపి అని అన్నారు. కుటుంబ ఆర్థిక స్థితిగతుల పైన అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వచ్చి ఇల్లు ఇల్లు తిరుగుతూ బీసీ ఎస్సీ ఎస్టీల పై సమగ్ర సర్వే చేస్తున్నారని రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులో పేరు నమోదులు, తీసివేతలు చేపడుతున్నారని తెలిపారు. 18 లక్షల 515 మంది గతంలో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్నవారు ఉన్నారని 12,07,558 మంది రేషన్ కార్డుల పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల లోపు ఉన్న వారికి ఏడున్నర ఎకరాల పుష్కి మూడున్నర ఎకరాల తరి ఉన్న రైతులకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని దాదాపు పేదలందరికీ రేషన్ కార్డులు అందుతాయి అన్నారు. 12 సంవత్సరాల కాలంగా పెళ్లి అయిన నూతన దంపతులకు రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని ప్రస్తుతం తాము ఆ దంపతులకు రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు.జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రాస్తారోకోలు ధర్నాలు చేస్తుందో తెలియడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు రైతులకు భరోసా, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఏడాదికి రూ.12 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గగ్గోలు పెడుతుందా అర్థం కావడంలేదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు స్థలం ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు అందిస్తామని అనంతరం ప్రభుత్వమే స్వయంగా ఇంటి స్థలం అందించి ఇల్లు నిర్మాణం చేసి ఇస్తుందని తెలిపారు. 29 రాష్ట్రాలలో రైతు కూలీలకు నెలకు ₹1000 ఇచ్చిన దాఖలాలు ఏ రాష్ట్రంలో లేవని దేశవ్యాప్తంగా అది ఒక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డు రాలేదని ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకుంటే అతి త్వరలో రేషన్ కార్డు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని తమ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి కార్డు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ధన నాయక్ దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, చీకట్ల మొండయ్య, కల్లేపల్లి జానీ, పన్నాల రాములు, అమీర్ శెట్టి రాజలింగం, బిరుదు కృష్ణ, ముత్యాల రవీందర్, తిరుపతి, మేకల పోచం, దున్నపోతుల రాజయ్య చింతల రాజు ,ప్రేమ్ చందర్ రావు, రఫీక్, నల్లవెల్లి ప్రభాకర్, గుండా మురళి, గాదాసు రవీందర్, కుమార్ కిషోర్, ఈర్ల శేఖర్, లక్ష్మణ్, శోభ ల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం . గతంలో అమలు చేసిన కార్యక్రమాలు అన్ని కొనసాగిస్తూ వాటికి అదనంగా ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మనకు ప్రాథమిక హక్కులలో భాగంగా ఉచిత విద్య ఉచిత వైద్యం ఈ రెండు కల్పింప చేయడం ప్రభుత్వ బాధ్యత వైద్య సదుపాయానికి సంబంధించి ప్రభుత్వపరంగా అవకాశాలు ఏ మేరకు ఉన్న వాటిని మనం పొందే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వపరంగా పొందలేని సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ లో ఆశ్రయించడం సహజం. ప్రభుత్వ పరంగా ఆరోగ్య శ్రీ లో జరిగే వైద్య సదుపాయాలను వినియోగించుకివాలి సీఎం సహాయనిది ద్వారా కొంత మాత్రమే మనకు లబ్ది చేకూరుస్తుంది కానీ ఆరోగ్య శ్రీ ద్వారా పూర్తిగా వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అండగా నిలుస్తున్నాం అని అన్నారు . కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. 1 తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఉచిత బస్ రవాణా సౌకర్యం, 2 నిరుపేదలు అయిన దళితులు గిరిజనులు బలహీన వర్గాలు అల్పసంఖ్య వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్య సదుపాయం అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు . 80 శాతం ప్రజలు ఉచిత విద్యుత్ పొందుతున్నారు అని అన్నారు. 3 రైతులకు ఏకకాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల వరకు రుణమాఫీ 85 శాతం జరిగింది అన్నారు. ఇంకో 25 శాతం మిగిలి ఉంది అని అన్నారు . 2 లక్షల పైన ఉన్న వారికి కూడా రుణ మాఫీ చేయాలని ప్రభుత్వానికి ఉంది కాని నిధుల కొరతతో మాత్రమే జాప్యం అవుతుంది అని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ వడ్డీ మాఫీ గాని మిగిలిపోయింది. దశలవారీగా ఇవ్వడంతో ఆ డబ్బులు వడ్డీకి పోయాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంగా రుణమాఫీ చేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి అసలు రుణమాఫీ ఆలోచననే లేదని అన్నారు. పెట్టుబడి దారులకు మాత్రమే బీజేపీ లక్షల కోట్ల అప్పుల రుణాన్ని బ్యాంకుల ద్వారా మాఫీ చేస్తుంది కానీ రైతులకు రుణమాఫీ చేసే ఆలోచన లేదు అని అన్నారు . గతంలో రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడకుండా అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం యూపీఏ చైర్ పర్సన్ గా సోనియాగాంధీ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తే 2 లక్షల పైన ఉన్న వారు కూడా రుణమాఫీ చేయవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు రుణమాఫీ చేయడానికి సహాయం వారి బాధ్యతగా సహాయం అందించాలని అన్నారు. గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.గతంలో ఆరోగ్యశ్రీ 5 లక్షలు ఉన్న పరిమితి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది 10 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారు. రేషన్ కార్డుల జాబితాలో పేరు రాని వారు ఆందోళన చెందవద్దని రేషన్ కార్డ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. 21వ తేదీ నుండి గ్రామసభ వార్డు సభలలో పేరు నాని వారు మళ్లీ నమోదు చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. అర్హత కలిగిన వారందరికీ గృహ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు పంపిణీకి ప్రభుత్వ స్వీకారం చుట్టిందని పూర్తిగా ఇల్లు లేని వారు వికలాంగులు ఒంటరి మహిళలకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ అని ఎంతమందికి ఇచ్చిందో తెలియదు కానీ గ్రామాలలో వెళ్తే ఇందిరమ్మ గృహ సదుపాయాలు మాత్రమే కనిపిస్తాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం పొందలేకపోయినా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో గల్ఫ్ లో అకాల మరణం పొందిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల సహాయం అందే విధంగా కార్యక్రమాన్ని అమలు జరిగే విధంగా చేయగలిగాను అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, ఎం ఎ బారి ,బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ,పిప్పరి అనిత, రాధా కిషన్ రావు, యూత్ కాంగ్రెస్ జగిత్యాల నియోజక వర్గం అధ్యక్షులు నల్లస్వామిరెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి

(మొదటి పేజీ తరువాయి...)

మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. విద్యావంతులు, మేధావులకు వేదికగా శాసనమండలిని మార్చాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్నానని గతంలో గెలిచినవారు పట్టించుకోలేదని, నిరుద్యోగులకు న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణలోని నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషిచేస్తా అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. 317 G.O తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు. నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సమాయత్తమవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అల్ఫోర్స్ పక్షాన ఉచిత యాప్ రూపొందించామని. దీని ద్వారా 3వేల గంటల నిడివి గల నాణ్యమైన బోధన ఉద్యోగార్థులకు అందిస్తామన్నారు. దీనిని నిరుద్యో గులు ఉపయోగించుకుని రాబోవు ఉద్యోగ పరీక్షలలో విజయం సాధించాలన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని, దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిశానన్నారు. మరోవైపు ప్రయివేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్,ఫీజురీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు నిరంతరం కష్టపడతాం

### బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్



**సుల్తానాబాద్ జనవరి 19 (ప్రజాజ్యోతి)**

స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ గ్రామాలు తిరుగుతూ బిజెపి గెలుపుకు కృషి చేస్తామని బిజెపి మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అన్నారు ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటు చేసిన మనకి బాత్ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం 2024 లో భాగంగా పెద్ద సంఖ్యలో సభ్యత్వం చేయడం జరిగిందని అన్నారు.. అలాగే పెద్ద మొత్తంలో క్రియాశీలక సభ్యత్వం జరిగిందన్నారు, సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు కార్యకర్తలందరికీ ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.సుల్తానాబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా నాకు అవకాశం ఇచ్చిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీ జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని అందరిని కలుపుకుని పార్టీని ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన కందుల శ్రీనివాసు ను నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు... ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మల్క భాగ్యలక్ష్మి , కొల్లూరి సంతోష్, ఇగురం రామస్వామి, పెరక రమేష్,మెండే శంకరయ్య, నర్సింగజు రమేష్,కొమ్మిడ్డి కుమార్ రెడ్డి,వడ్లకొండ మహేష్‌గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్, రామ్ రెడ్డి, పొన్నం మనికాంత్ ,కుమార్, బాలకృష్ణ, దాసరి వెంకటేష్, రాజు,పొలం వేణు వెంకటేష్, మనోహర్, ముత్యాల రాజు, దశరతం, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో అంతర్గత సమస్యలపై దృష్టి పెట్టండి

### గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 19, (ప్రజాజ్యోతి)**

రాష్ట్రప్రభుత్వం,జిల్లా కలెక్టర్లు,స్పెషల్ ఆఫీసర్లు గురుకులాల్లో ఉన్న అంతర్గత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు.ఇటీవల ప్రభుత్వం గురుకులాలకు స్పెషల్ ఆఫీసర్లను కేటాయించింది. అయితే స్పెషల్ ఆఫీసర్లు ఆయా గురుకులాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటిని జిల్లా కలెక్టర్లు దృష్టికి తీసుకుపోవాలని ప్రభుత్వం సూచించింది.అయినప్పటికీ స్పెషల్ ఆఫీసర్లు ఇంకా గురుకులాల అంతర్గత సమస్యలపై కలెక్టర్లకు, ప్రభుత్వానికి చెప్పడంలో వెనుకంజలోనే ఉన్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా పిల్లలకు మెను పెంచి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నదని అన్నారు.అలాగే అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యలను స్పీడ్ గా పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికైనా గురుకులాల్లో అంతర్గతంగా ఉన్నసమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు పరిష్కరించాలని ఆయన కోరారు.ప్రభుత్వం వేల కోట్లు కేటాయించి గురుకులాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ అంతర్గతంగా ఉన్న చిన్న, చిన్న సమస్యల మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వం మంచి ఫలితాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ గురుకుల తో పాటు , ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని మొగురం రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు



# కార్మికుల రక్షణ పై శ్రద్ధ లేని సింగరేణి

### ఏఐటియుసి నాయకులు

**గోదావరిఖని, జనవరి 19(ప్రజాజ్యోతి)**

సింగరేణి యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై లేదని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఆరోపించారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో యూనియని ఆర్జీవన్ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీ వన్ ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు.ఓసిపి 5 లో ట్రేనింగ్ లేని ఆపరేటర్ లతో వాల్వోలను నడిపించి వాల్వో ప్రమాదానికి అధికారులే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.టెక్నిషియన్స్ లేకుండా మజ్దూర్ లతో పనులు చేయించుతున్నారని,ప్రమాదాలకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ఓసిపి ప్రశ్నించారు.ఓసిపి 5 లో అధికారుల నిర్వాకం వల్ల జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని,ఓసిపి 5 యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఆక్షేపించారు.ఓసిపి 5 యాజమాన్యం కార్మికుల సమస్యల పరిష్కారం లో గుర్తింపు సంఘానికి ప్రాధాన్యత ఇవ్వకుండా మైన్స్ కమిటీ,సేఫ్టీ కమిటీ సమావేశాలలో కార్మికుల భద్రత పై తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం లేదన్నారు.ఇతర యూనియన్ నాయకులతో చెట్టాపట్టాలేసుకుంటూ ప్రమాదాలకు కారకులౌతున్నారని ధ్వజమెత్తారు.ఓసిపి 5 యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను స్వస్తి చెప్పాలని లేనిపక్షంలో మైన్స్ కమిటీ,సేఫ్టీ కమిటీ సమావేశాలను బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. ఈ విషయంపై సంస్థ ఉన్నాతాదికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్,రంగు శ్రీను,గుర్రం ప్రభుదాస్,గండి ప్రసాద్, ఉదయభాను,మాదిరెడ్డి శ్రీధర్, మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య,కారంపూడి వెంకన్న,దొంత సాయన్న,కే.శ్రీనివాస రావు,బలుసు రవి,చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, గొడిశెల నరేశ్,చంద తిరుపతి,భక్తి శ్రీనివాస్,కలవేణి రాజేశ్,ఏగోలపు శంకరయ్య,కొప్పుల లింగయ్య,నంది నరేశ్,సదా మల్లేష్,ఆకుల సురేష్,ఊరడి అంజయ్య,బి.కనకయ్య,జే.దేవయ్య పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

### మరొకరి పరిస్థితి విషమం

**జమ్మికుంట, జనవరి 19, (ప్రజాజ్యోతి ):**





ద్విచక్ర వాహనం అదుపుతప్పి సైడ్ డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఇల్లందకుంట మండల కేంద్రంలో చోటు చేసుకుంది..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన సకినాల నరేష్ తన అత్తగారిల్లు అయిన ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి కి వెళ్తున్న క్రమంలో ద్విచక్రవాహనం పై పాతర్లపల్లి గ్రామానికి చెందిన బాబాయి కోడం జైపాల్ తో వెళ్తుండగా ఇల్లందకుంట గ్రామంలో బైక్ అదుపు తప్పి సైడ్ డ్రైనేజీలో ఇరుక్కుపోయి నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు... మృతికి భార్య తో పాటు రెండు నెలల పాప ఉంది. జైపాల్ కి తలకు బలమైన గాయం కాగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ యంజి యం కి ఆసుపత్రికి తరలించారు.

# మాల మహానాడు నాయకులపై కేసు నమోదు చేయండి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్



**సుల్తానాబాద్ జనవరి 19 (ప్రజాజ్యోతి)**

ఎమ్మార్పీఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు నాయకులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ స్థానిక నాయకులతో కలిసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గుండ థామస్ మాట్లాడుతూ . ఈనెల 17న గోదావరిఖనిలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్, చేసిన వాఖ్యలు యావత్తు మాదిగ జాతిని అవమానించడం జరిగిందని వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అలాగే వారు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్యాదాసి చంద్రమౌళి ఎనగందుల నాంపల్లి కనకం శంకర్ అట్లూరి గంగారం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ పది, ఇంటర్ తరగతులను పరిశీలించిన అధికారులు



**చొప్పదండి, జనవరి 19 (ప్రజాజ్యోతి ):**

చొప్పదండి ఎక్సలెంట్ హైస్కూల్ లో జరుగుతున్న ఓపెన్ పది, ఇంటర్ తరగతులను ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ చల్వాజీ నాగేశ్వర్ రావు,రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస రావు పరిశీలించారు. చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ పది, ఇంటర్ మంచి అవకాశమని వినియోగించుకొని ఉన్నత చదువులు చదివి జీవితం లో ఉన్నత స్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించారు.సెలవు రోజుల్లో జరుగుతున్న తరుగతులను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని కోరారు.తరగతులకు హాజరైన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ కె .దేవానంద్, కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్, లెక్చరర్ లు బండారి శ్రీనివాస్, రామకృష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కరీంనగర్ టౌన్,జనవరి 19, (ప్రజాజ్యోతి ):**

మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లోని హనుమాన్ నగర్,వడ్డెర బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. బస్తీ ప్రజలను ఉద్దేశించి డాక్టర్ ఎల్ .శేషా శైలజ మా ట్లాడుతూ ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ కనబరచకుండా తగిన జాగ్రత్తలుపాటించాలన్నారు.వైద్యుల సలహాలు సూచనల మేరకు జీవితాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు.ఉచిత వైద్య శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న 128 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశా రు.ఈ శిబిరంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు,జనరల్ ఫిజిషియన్ స్వాతి , పిల్లల వైద్య నిపుణులు కే సప్త ఋషి,డాక్టర్ లికిత ఎం . ఎస్ ఈ న్ టీ,ఆస్మా బేగం,తోట ప్రమోద్,దావులూరి మురళీధర్ ,మాధవ సేవసమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు,కార్యదర్శి జి మహేశ్వర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్,సభ్యులు ఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 37ఏళ్ళ తరువాత ఒకే వేదికపై విద్యార్థులు, ఉపాధ్యాయులు



**జమ్మికుంట,జనవరి19, (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–88 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు.గత 37సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాలలో కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. వివిధ ప్రాంతాలు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాటి వింతలు విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రామనాథం,విఠల్ రావు,సత్తయ్య,బొందయ్య,బషీరోద్దీన్ గురువులను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం లను ఆహ్వానించి కాలువాలతో ఘనంగా సత్కరించారు.పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 250మంది విద్యార్థులకు ప్లేట్లు బహూకరించారు.ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట లో వాసవి క్లబ్ కమిటీ ఎన్నిక

### రామాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారోత్సవం



**జమ్మికుంట,జనవరి19, (ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర అయోధ్యా గా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరుపేదలకు సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆమె అన్నారు. ఇల్లంతకుంట మండలం వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.వాసవి క్లబ్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడిగా వంగల ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్ కోశాధికారిగా కండెం వేణు చేత జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెర్సీ నగునూరి శైలజ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ ఉందా కేదారి మాట్లాడుతూ, ఇల్లందకుంట మండల వాసవి క్లబ్ నూతన కమిటీకి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిష్యత్తులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందిస్తూ ముందుకు కొనసాగుతామని తెలిపారు.అదేవిధంగా మరికొంతమందిని సభ్యులుగా చేర్చుకుంటామని వాసవి క్లబ్ తో పాటు వాసవి వనితా క్లబ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే మరో వాసవి క్లబ్ ఏర్పాటు చేసి మండలంలో విస్తృత సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల సమానత్వం కోసమే రాజ్యాంగం

### మాజీ ఎమ్మెల్యే సోమారపు

**గోదావరిఖని, జనవరి 19 (ప్రజాజ్యోతి )**



దేశ ప్రజల సమానత్వం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాశారని రామగుండం మాజీ శాసనసభ్యులు సోమారపు సత్యనారాయణ అన్నారు.భారత రాజ్యాంగం ఆమోదం పొంది75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,ఆలయ ఫౌండేషన్,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ,రామగుండం కార్పొరేషన్ 29వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ హాజరై పూలే,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ప్రజలందరికీ పూర్తిస్థాయిలో రాజ్యాంగ ఫలాలు అందలేదని,రాజ్యాంగం అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి ఎంతో శ్రమించారని ఆయన కృషి ఫలితమే దేశంలో అన్నివర్గాలకు హక్కులు కల్పించబడ్డాయన్నారు.దళిత అనగారిన వర్గాలు ఆర్థికంగా ఎదిగేందుకు అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు .రాజ్యాంగం అమలు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొం కూరి మధు,ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్ నేతృత్వంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మధ్యప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ,సీనియర్ ఐఏఎస్ అధికారి,పరికిపండ్లనరహరిని,విశిష్టఅతిథులు,పులి మోహన్,గొర్రె రమేష్,సింగరేణి ఏజీఎం,మహేష్,మొలుగూరి వీరయ్య,ఆర్నకొండ వెంకటేశ్వర్లు, కొంకటి లక్ష్మణ్ మంతెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య,కందుకూరి రాజారత్నం,ఎం ఏ కరీం ను అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ములుకుంట్ల కృష్ణస్వామి,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కోకన్వీనర్ గొర్రె నర్సింగరావు,జిల్లా కో కన్వీనర్లు గద్దల శశిభూషణ్,పోగుల రంగయ్య,బొట్ల స్వామి, దొమ్మటి శేఖర్,ఎంఏ కరీం,కాశిపాక రాజమౌళి,ఇనుముల రాజమౌళి, ఉప్పులేటి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

### సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుండాలి

### వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణి కుంట్ల శ్రీనివాస్

**జమ్మికుంట,జనవరి19,( ప్రజాజ్యోతి ):**

వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జమ్మికుంట పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్ గవర్నర్ ఇల్లందుల కిషన్ హాజరయ్యారు. అనంతరం వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అయితు రమేష్ ప్రధాన కార్యదర్శిగా గుడివాడ వెంకట సతీష్ కోశాధికారిగా రేణిగుంట రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో వైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన కమిటీ గా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. మాకు అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సేవలను పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. వాసవి క్లబ్ సభ్యుల సహకారంతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణిగుంట్ల రాజు తో పాటు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్ రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గందే ప్రవీణ్ జాంసాని రమేష్ రావి కంటి నీలకంఠం రావికంటి మధుబాబు జిల్లా చైర్మన్ గుండా కేదారి జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు లంకెలపల్లి శరత్ కుమార్ తో పాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**కరీంనగర్ టౌన్,జనవరి 19,( ప్రజాజ్యోతి ):**

తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ఆదివారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట భూదాత కర్ర పోచయ్య మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు కేతిరెడ్డి లక్ష్మారెడ్డి,దొంత రవి,గ్రామ మాలకుల పెద్దమనిషి శ్రీనివాస్,మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు,గ్రామ తాజా మాజీ సర్పంచ్ మల్లేతుల అంజయ్య, బూట్ల శ్రీనివాస్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఎలుక రాజు నాయకులు చెవుల మల్లేశం, తిరుపతి శంకర్,కర్ర రమేష్,రవి, నర్సయ్య, కొమురయ్య,శంకర్,సంజీవ్,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నేతలకు సన్మానం



**చొప్పదండి, జనవరి 19(ప్రజా జ్యోతి ):**

చొప్పదండి పట్టణ బిజెపి కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణ శాఖ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చిల్ల శ్రవణ్ ను, నూతనంగా జిల్లా కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన గుండెటి శివశంకర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి వార్డులో బిజెపిని బలోపేతం చేయాలని సూచించారు. మంచికట్ల మల్లేష్ ,జిట్టా కుమార్ ,అనుకారి సాయికృష్ణ,వడ్లూరి సుధాకర్ ,మంద శ్రీరామ్ ,కోటేష్,రాజిరెడ్డి,సంతోష్,ఆదిత్య ,గంగారం ,అఖిల్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితుల కొరకై జగిత్యాల లో శ్రీనివాస్ నామదేయులచే రక్త దాన శిబిరం






**జగిత్యాల రూరల్, జనవరి 19, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జగిత్యాల జిల్లా శ్రీనివాస మిత్రుల మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ డిప్యూటీ జిల్లా హెల్త్ అధికారి, జగిత్యాల వాట్సాప్అడ్మిన్రాజేశునిశ్రీనివాస్ ఏఎస్ఐ స్పెషల్ బ్రాంచ్ పోలీస్, డా రాచకొండ శ్రీనివాస్ , ఊటుకూరి శ్రీనివాస్ టీఎస్ఎస్ చైర్మన్, డా ఎల్లాల శ్రీనివాసరెడ్డి చే జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ శ్రీనివాసుల వార్షికోత్సవానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 300 మందికి పైగా శ్రీనివాసులు తరలివచ్చారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించి తలసేమియా భాధితులకు రక్తదానం చేసారు. రక్తదాన శిబిరంలో 40 మంది శ్రీనివాసులు పాల్గొని రక్తదానం చేసారు. రక్తదానం చేసిన వారందరికీ రెడ్ క్రాస్ సంస్థ వారి చే సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమం లో పిట్టల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, పాత శ్రీనివాస్, గుండి శ్రీనివాస్ శర్మ, గాజుల శ్రీనివాస్ మరియు జగిత్యాల జిల్లా లోని వివిధ మండలాల నుండి వచ్చిన తదితర శ్రీనివాస పేరు గల సభ్యులు 300మంది పాల్గొన్నారు తదుపరి విచ్చేసినటువంటి వారికి భోజన కార్యక్రమంను నిర్వహించారు

## అయ్యప్పస్వామి లచే సామూహికంగా ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

**జగిత్యాల, జనవరి 19, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలో అంగడి బజార్ 26 మంది స్వాములు వారి వీరిలో నిరంతరంగా 18 రోజులు పడి పూజా కార్యక్రమం నిర్వహించుకుని శబరిమల అయ్యప్ప స్వామి వారి దర్శనం చేసుకొని వచ్చిన అనంతరం ఆదివారం రోజు న చివరి అయ్యప్ప పడిపూజను ఘనంగా భక్తులకు కన్నుల విందుగా నిర్వహించారు ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో గురుస్వాములు మల్లేశం గురుస్వామి, శంకర్ గురుస్వామి, సత్తిరెడ్డి గురుస్వామి రాజన్న గురుస్వామి గౌతమ్ స్వామి ,26మంది అయ్యప్పల మాలదారులచే ఆదివారం రోజు న నిర్వహించారు పడి పూజ అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదము మరియు భిక్ష కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంను ముఖ్యంగా లోక కళ్యాణ ఆర్థం అందరు బాగుండాలి అందులో మనం ఉండాలని సందేశాన్ని తెలియజేసి గురు స్వాములు ఆ శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని మనసారా ఆ అయ్యప్ప స్వామిని వేడుకున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం శబరిమల నుండి వచ్చిన అయ్యప్పస్వామి లకు వారి వారి మాతలచే ,గురుస్వాముల చే మాల విరమణ చేశారు విచ్చేసినటువంటి భక్తులు అయ్యప్పస్వామి వారి దర్శనం చేసుకుని ఉత్సహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## అపి,రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలోఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**జగిత్యాల, జనవరి19, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన 12మంది నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి,ఉచిత మందులు,కంటి అద్దాలు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగసాగర్ ,డా.విజయ్,నాయకులు క్యాదసునాగయ్య ,శ్రీనివాసరావు ,ప్రభాత్ సింగ్ ఠాగూర్, రాజమౌళి,రంగు మహేష్,చంద శేఖర్, ఏనుగుల రాజు, రవి ,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జంగుబాయి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొడిమ్యాల,జనవరి 19, (ప్రజాజ్యోతి):**

మండలం పూడూర్ గ్రామంలో జంగుబాయి ఉత్సవాలలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ఆలయ ప్రాంగణంలో మంచినీటి బోర్ వేయించి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలివేరి నారాయణ,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్లు మేనేని రాజనర్సింగరావు,బండ రవీందర్ రెడ్డి,నాయకులు ముత్యం శంకర్ భూషణ్ రెడ్డి,మార్క శ్రీనివాస్,అజయ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే సందర్భంగా జడ్జిస్ మరియు లాయర్ల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ పాల్గొన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి నీలిమ

**జగిత్యాల, జనవరి 19, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల లో రిపబ్లిక్ డే సందర్భంగా జడ్జిస్ మరియు లాయర్ల ఫ్రెండ్లీ మ్యాచ్ చూపారులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి నీలిమా, ఫస్ట్ అడ్డాల్ డిస్టిక్ జడ్జి నారాయణ, ఫస్ట్ అడ్డాల్ జూనియర్ సివిల్ జడ్జి జితేందర్, సీనియర్ న్యాయవాదులు మురళీధర్, జనార్ధన్ రెడ్డి, ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, సీనియర్ అడ్వకేట్ మారిశెట్టి ప్రతాప్, పుట్టవత్తిని సతీష్, మామిడాల శ్రీకాంత్,బుజంగం,తిరుపతి, పాల్గొన్నారు.


## వెయ్యి గొంతులు , లక్ష డప్పులతో చలో జగిత్యాల



**రాయికల్,జనవరి 19,ప్రజాజ్యోతి**

రాయికల్ మండలం , భూపతిపూర్ గ్రామం లో ఈ నెల 24 వ తేదిన జగిత్యాల లో జరిగే మందకృష్ణమాదిగ సన్నాహక సమావేశం ను విజయవంతం చేయాలని రాయికల్ మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ కోరారు.. వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ సారథ్యంలో వేయి గొంతులు లక్ష డప్పులతో హైదరాబాద్ లో ఫిబ్రవరి 7 న భారీ ప్రదర్శన నిరహిస్తున్నారని .....ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈ నెల 24 న జగిత్యాల లో నిర్వహించే సన్నాహక సమావేశం లో మంద కృష్ణమాదిగ అన్న పాల్గొంటున్న దృష్ట్యా ప్రతీ గ్రామం నుండి డప్పు కళాకారులు మాదిగ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పాలేపు సురేష్ , కండ్లపెల్లి నరేష్ MEF జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లె చిన్నయ్య మరియు భూపతిపూర్ గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బోరెవెల్ వాహనం బోల్తా





**కొడిమ్యాల,జనవరి19, (ప్రజాజ్యోతి):**

బోర్ వెల్ వాహనం బోల్తా పడి కార్మికులకు గాయాలైన ఘటన కొండగట్టు శివారులో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల నుండి కొండగట్టు వైపు వస్తున్న బోర్ వెల్ వాహనం వెనుక ఉండే రాడ్ ఊడిపోవడంతో అదుపుతప్పి కొండగట్టు పెట్రోల్ బంక్ సమీపంలో బోల్తా పడింది.బోర్ వెల్ వాహనంలో ప్రయాణిస్తున్న కార్మికులకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించి,క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


## జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ను సత్కరించిన భోగ శ్రావణి



**జగిత్యాల్ టౌన్,జనవరి 19, (ప్రజాజ్యోతి).**

జాతీయ పసుపు బోర్డు మొదటి చైర్మన్ గా బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి ఎన్నికైన సందర్భంగా ఈ రోజు వారిని స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, జగిత్యాల్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్, మామిడాల కవిత, సింగం పద్మ, పిండేరు భాను ప్రియ, కడార్ల లావణ్య, కాసెట్టి తిరుపతి, తిరుపతి నాయక్, సాయిరాజ్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా భవన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**జగిత్యాల రూరల్, జనవరి19, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల పట్టణ మరియు జగిత్యాల అర్బన్ , రూరల్ మండలం , సారంగపూర్ , బీర్పూర్ , రాయికల్ మండలాల సీఎం సహాయ నిధి 1 కోటి 85 లక్షల 20 వేల రూపాయల చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతుంది 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పాలన నడిచిందికాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలకు మిన్నగా మన ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం గతంలో అమలు చేసిన కార్యక్రమాలు అన్ని కొనసాగిస్తూ వాటికి అదనంగా ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మనకు ప్రాథమిక హక్కులలో భాగంగా ఉచిత విద్య ఉచిత వైద్యం ఈ రెండు కల్పింపచేయడం ప్రభుత్వ బాధ్యతవైద్య సదుపాయానికి సంబంధించి ప్రభుత్వపరంగా అవకాశాలు ఏ మేరకు ఉన్న వాటిని మనం పొందే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వపరంగా పొందలేని సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ లో ఆశ్రయించడం సహజం ప్రభుత్వ పరంగా ఆరోగ్య శ్రీ లో జరిగే వైద్య సదుపాయాలను వినియోగించుకివాలి సీఎం సహాయనిది ద్వారా కొంత మాత్రమే మనకు లబ్ది చేకూరుస్తుంది కానీ ఆరోగ్య శ్రీ ద్వారా పూర్తిగా వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అండగా నిలుస్తున్నాం అని అన్నారు .

## కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు వివరించారు

**— తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమమే ద్యేయంగా ఉచిత బస్ రవాణా సౌకర్యం**

**— నిరుపేదలు అయిన దళితులు గిరిజనులు బలహీన వర్గాలు అల్పసంఖ్య వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్య సదుపాయం అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు .**

**80 శాతం ప్రజలు ఉచిత విద్యుత్ పొందుతున్నారు అని అన్నారు**

**—రైతులకు ఏకకాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ**

ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల వరకు రుణమాఫీ 75 శాతం జరిగింది అన్నారు.ఇంకో 25 శాతం మిగిలి ఉంది అని అన్నారు .2 లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి ఉంది కాని నిధుల కొరతతో మాత్రమే జాప్యం అవుతుంది అని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ వడ్డీ మాఫీ గాని మిగిలిపోయిందిదశల వారీగా ఇవ్వడంతో ఆ డబ్బులు వడ్డీకి పోయాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంగా రుణమాఫీ చేసిందని అన్నారు.బిజెపి ప్రభుత్వానికి అసలు రుణమాఫీ ఆలోచననే లేదని అన్నారు. పెట్టుబడి దారులకు మాత్రమే బీజేపీ లక్షల కోట్ల అప్పుల రుణాన్ని బ్యాంకుల ద్వారా మాఫీ చేస్తుంది కానీ రైతులకు రుణమాఫీ చేసే ఆలోచన లేదు అని అన్నారు

గతంలో రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పడకుండా అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తే 2 లక్షల పైన ఉన్న వారు కూడా రుణమాఫీ చేయవచ్చని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వాలకు రుణమాఫీ చేయడానికి సహాయం వారి బాధ్యతగా సహాయం అందించాలని అన్నారు.గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.గతంలో ఆరోగ్య శ్రీ 5 లక్షలు ఉన్న పరిమితి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది 10 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయం పొందవచ్చు అని అన్నారు.రేషన్ కార్డుల జాబితాలో పేరురానివారు ఆందోళన చెందవద్దని రేషన్ కార్డ్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు.21వ తేదీ నుండి గ్రామసభ వార్డు సభలలో పేరు నాని వారు మళ్లీ నమోదు చేసుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు.అర్హత కలిగిన వారందరికీ గృహ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.నియోజకవర్గానికి 3500 ఇండ్లు పంపిణీకి ప్రభుత్వ స్వీకారం చుట్టిందని పూర్తిగా ఇల్లు లేని వారు వికలాంగులు ఒంటరి మహిళలకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ అని ఎంతమందికి ఇచ్చిందో తెలియదు కానీ గ్రామాలలో వెళ్తే ఇందిరమ్మ గృహ సదుపాయాలు మాత్రమే కనిపిస్తాయని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం పొందలేకపోయినా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గల్ఫ్ లో అకాలమరణం పొందిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల సహా యం అందే విధంగా కార్యక్రమాన్ని అమలు జరిగే విధంగా చేయగలిగాను అని అన్నారు.